# ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

## గ్రామ/వార్డు వాలంటీర్లు & గ్రామ/వార్డు సచివాలయాల శాఖ. వివిధ సంక్షేమ పథకాలలో, 6 అంచెల పరిశీలన (6 STEP VALIDATION ) ద్వారా అర్హత వుండి అనర్హులైన లబ్దిదారుల అర్జీలను పరిగణించుటకు, ప్రామాణిక కార్య విధానం(SOP)

**ఉపోద్ఘాతం**

పరిపాలనలో ప్రధాన అంశమైన ***నవరత్నాలు*** ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేసే వ్యవస్థను పునరిద్ధరించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. అర్హులైన వ్యక్తులందరికీ, కుల, మత,వర్గ,ప్రాంత,లింగ,రాజకీయాలకు అతీతంగా, ప్రభుత్వ పథకాల లబ్దిని సంతృప్త స్థాయిలో అందజేయడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యం. కానీ, కొందరు అర్హులైన వారు క్రింది కారణాల వలన అనర్హులవుతున్నారు.

అ) భూములు,వాహనాలకు సంబంధించిన యజమానుల పేర్లలో మార్పిడి చేసుకోలేకపోవడం

ఆ) రికార్డులలో తప్పు నమోదులు

ఇ) అవగాహనారాహిత్యం

ఈ) గతంలో ఆదాయపన్ను కట్టి వుండి, ప్రస్థుతం ఆదాయపన్ను పరిధిలోకి రాని వారు

ఉ) బహుళ గృహాలకు ఉమ్మడి కరెంటు మీటరు కలిగి వుండువారు

ఊ) లబ్దిదారులను గుర్తించేటప్పుడు సరైన దృవ పత్రాలు అందుబాటులో లేకపోయివుండుట, లేదా,

లబ్దిదారులకు తెలీయకుండానే, వారి పేరున ఇతరులు లబ్ది పొంది వుండవచ్చు.

**పైన తెలిపిన సందర్భాలలో అర్హులైన వ్యక్తులు తమ తప్పిదం లేకున్ననూ, ప్రభుత్వ పథకాలను పొందలేకపోయినందున, అట్టివారి కోసం ప్రామాణిక కార్య విధానంను అనుసరించి, నిర్ణీత కాల వ్యవధిలో, తగు రీతిగా విచారణ చేసి చర్యలు తీసుకొనవలెను.**

## ప్రామాణిక కార్య విధానం.......

| క్రమ సంఖ్య | వివరములు | చేయవలసిన పనులు | బాధ్యులైన అధికారులు |
|---|---|---|---|
| **1** | **నేరుగా అర్జీల నమోదు / స్పందన / 1902** | **అర్జీలను 1 పని దినంలోగా, సంబంధిత గ్రామ సంక్షేమ సహాయకుడు / వార్డు సంక్షేమ & అభివృద్ధి కార్యదర్శికి పంపవలెను** | **డిజిటల్ సహాయకుడు / వార్డువిద్యా & డేటా ప్రాసెసింగు కార్యదర్శి** |
| **2** | **ప్రాథమిక క్షేత్ర స్థాయి విచారణ** | **3 పని దినాలలో క్షేత్ర స్థాయి విచారణ నివేదికను పంచాయతీ కార్యదర్శికి / వార్డు** | **గ్రామ సంక్షేమ & విద్యా సహాయకుడు / వార్డు సంక్షేమ & అభివృద్ధి కార్యదర్శి** |

| | | | |
|---|---|---|---|
| | | పరిపాలనా కార్యదర్శికి ఇవ్వవలెను | |
| 3 | రెండవసారి క్షేత్ర స్థాయి విచారణ | 3 పని దినాలలో రెండవసారి క్షేత్ర స్థాయి విచారణ నివేదికను ఎంపీడీవో /మునిసిపల్ కమీషనర్లకు సమర్పించవలెను | పంచాయతీ కార్యదర్శి / వార్డు పరిపాలనా కార్యదర్శి |
| 4 | జాయింట్ కలెక్టర్లకు (గ్రామ,వార్డు సచివాలయాలు&అభివృద్ధి) సిఫారసు | పంచాయతీ కార్యదర్శి / వార్డు పరిపాలనా కార్యదర్శులు సమర్పించిన తనిఖీ నివేదికలను పరిశీలించి, ఎంపీడీవో /మునిసిపల్ కమీషనర్లు తమ నివేదికలను 3 పని దినాలలో సిఫారసుతో జాయింట్ కలెక్టర్లకు (గ్రామ,వార్డు సచివాలయాలు& | ఎంపీడీవో /మునిసిపల్ కమీషనర్లు |

| | | | |
|---|---|---|---|
| | | అభివృద్ధి) సమర్పించవలెను | |
| 5 | అంతిమ అధికారం | ఎంపీడీవో /మునిసిపల్ కమీషనర్లు సమర్పించిన నివేదికలను ఆధారంగా జాయింట్ కలెక్టర్లు(గ్రామ,వార్డు సచివాలయాలు& అభివృద్ధి) 4 పని దినాలలో ఉత్తర్వులు జారీ చేస్తారు. | జాయింట్ కలెక్టర్లు(గ్రామ,వార్డు సచివాలయాలు&అభివృద్ధి) |
| 6 | *నివేదికలలో తేడాలు*<br>__1 మొదటి సందర్భం__<br><br>సంక్షేమ సహాయకుడు / వార్డు సంక్షేమ& అభివృద్ధి కార్యదర్శి చేసిన పరిశీలన & పంచాయతీ కార్యదర్శి / వార్డు పరిపాలనా కార్యదర్శి చేసిన క్షేత్ర స్థాయి తనిఖీ సమానమైనపుడు | నివేదికలను పరిశీలించి జాయింట్ కలెక్టర్లు(గ్రామ,వార్డు సచివాలయాలు& అభివృద్ధి)కు సిఫారసు చేయవలెను | ఎంపీడీవో /మునిసిపల్ కమీషనర్లు |

| | | | |
|---|---|---|---|
| | <u>2 రెండవ సందర్భం</u><br>**సంక్షేమ సహాయకుడు / వార్డు సంక్షేమ& అభివృద్ధి కార్యదర్శి చేసిన పరిశీలన & పంచాయతీ కార్యదర్శి / వార్డు పరిపాలనా కార్యదర్శి చేసిన క్షేత్ర స్థాయి పరిశీలన**<br>***సమానం కానప్పుడు*** | **ఇతర పత్రాలతో పాటు, నివేదికలను పరిశీలించాలి.**<br><br>**వ్యక్తిగతంగాగానీ, వేరే అధికారిని పంపిగానీ, విచారణ చేయించి,సదరు నివేదికను జాయింట్ కలెక్టర్లు (గ్రామ,వార్డు సచివాలయాలు& అభివృద్ధి) కు సమర్పించవలెను** | **ఎంపీడీవో /మునిసిపల్ కమీషనర్లు** |

| | | | |
|---|---|---|---|
| 7 | యాదృచ్ఛిక తనిఖీ (ర్యాండమ్ వెరిఫికేషస్) | 1.గ్రామ సంక్షేమ సహాయకుడు / వార్డు సంక్షేమ& అభివృద్ధి కార్యదర్శి చేసిన క్షేత్ర స్థాయి విచారణ & పంచాయతీ కార్యదర్శి / వార్డు పరిపాలనా కార్యదర్శి,చేసిన క్షేత్ర స్థాయి విచారణ ఒకే విధంగా *సమానమైనపుడు,* 10% యాదృచ్ఛిక తనిఖీ (ర్యాండమ్ వెరిఫికేషస్) చేయాలి | ఎంపీడీవో /మునిసిపల్ కమీషనర్లు |
| | | 2.ఎంపీడీవో /మునిసిపల్ | జాయింట్ కలెక్టర్లు(గ్రామ,వార్డు |

| | | | |
|---|---|---|---|
| | | కమీషనర్ల నివేదికలలో 1% యాదృచ్ఛిక తనిఖీ (ర్యాండమ్ వెరిఫికేషన్) చేయాలి | సచివాలయాలు& అభివృద్ధి) |
| 8 | డేటా బేస్ లో మార్పులు | దరఖాస్తుదారుడు అర్హుడని తేలినప్పుడు, జాయింట్ కలెక్టర్లు(గ్రామ,వార్డు సచివాలయాలు& అభివృద్ధి) జారీ చేసిన ఉత్తర్వులు ఆధారంగా సంబంధిత శాఖ వారు 3 పని దినాలలో తమ డేటా బేస్ లో మార్పులు చేయాలి | సంబంధిత శాఖాధిపతి |
| 9 | దరఖాస్తుదారుడికి తెలియపరుచుట | జాయింట్ కలెక్టర్ల(గ్రామ,వార్డు సచివాలయాలు& | డిజిటల్ సహాయకుడు / వార్డువిద్యా&డేటా ప్రాసెసింగు కార్యదర్శి |

| | | | |
|---|---|---|---|
| | | అభివృద్ధి) నిర్ణయాన్ని సంబంధిత దరఖాస్తుదారుడికి తెలియజేయాలి | |
| 10 | అర్హులైన నూతన వ్యక్తులు మళ్ళీ దరఖాస్తు చేసుకొనవచ్చునా ? | సంబంధిత శాఖ వారి డేటాబేస్ నందు నవీకరణ చేసిన తర్వాత,అర్హులైన వ్యక్తులు మళ్ళీ దరఖాస్తు చేసుకొని, లబ్ది పొందవచ్చును | సంక్షేమ&విద్యా సహాయకుడు / వార్డు సంక్షేమ& అభివృద్ధి కార్యదర్శి |
| 11 | తాజాగా పెండింగులో ఉన్న దరఖాస్తులు | దరఖాస్తులను మొదట పరిశీలించి,పైన పేర్కొన్న పరిశీలనా విధానమును అనుసరించి, విచారణ జరిపి, నిర్ణయం తీసుకొనబడుతుంది | సంక్షేమ&విద్యా సహాయకుడు / వార్డు సంక్షేమ& అభివృద్ధి కార్యదర్శి& పంచాయతీ కార్యదర్శి/వార్డు పరిపాలనా కార్యదర్శి |

| | | | |
|---|---|---|---|
| 12 | పరిష్కరించబడని అర్జీలు | దరఖాస్తుదారులు మళ్ళీ దరఖాస్తు చేసుకొని,లబ్ధి పొందవచ్చును | డిజిటల్ సహాయకుడు / వార్డువిద్యా&డేటా ప్రాసెసింగు కార్యదర్శి |
| 13 | డేటా బేస్ లో నవీకరణ పై నివేదిక | సంబంధిత శాఖలు, గ్రామ/వార్డు వాలంటీర్లు& గ్రామ/వార్డు సచివాలయాల శాఖ యొక్క ముఖ్య కార్యదర్శి గారికి ప్రతి వారం నివేదికలు మొదటి 5నెలలు సమర్పించాలి. తరవాతి 6 వ నెల నుంచి, ప్రతి నెలా 5 వ తేదీన కానీ, 5వ తేదీ లోపల గానీ నెలవారీ నివేదికలు సమర్పించవలెను | సంబంధిత శాఖాధిపతులు |
| 14 | నెలవారీ ప్రగతి నివేదికలు | ప్రతి నెలా 5 వ తేదీన కానీ, 5వ తేదీ లోపల | జాయింట్ కలెక్టర్లు(గ్రామ,వార్డు సచివాలయాలు& అభివృద్ధి) |

| | | | |
|---|---|---|---|
| | | గానీ జాయింట్ కలెక్టర్లు (గ్రామ,వార్డు సచివాలయాలు& అభివృద్ధి), గ్రామ/వార్డు వాలంటీర్లు& గ్రామ/వార్డు సచివాలయాల శాఖ యొక్క కమీషనర్ గారికి నెలవారీ నివేదికలు సమర్పించవలెను | |